అడల్ట్స్ ఓన్లీ కథ A

# భ్రమ

కోలపల్లి ఈశ్వర్

సికింద్రాబాద్ స్టేషన్‌లో రైలు దిగగానే రఘురామ్, నిరంజన్ ఆఫీసుకి ఫోన్ చేశాడు. ఎవరో ఫోన్ రిసీవ్ చేసుకున్నాక- నిరంజన్ లైన్‌లోకి వచ్చాడు.

''ఏరా రఘూ! బాగున్నావా?'' పలకరించాక చెప్పాడు.

''ఉదయం స్టేషన్‌కి వచ్చాన్రా.. నెల్లూర్ అవతల జరిగిన ట్రెయిన్ యాక్సిడెంట్ వల్ల నువ్వొచ్చే ట్రెయిన్ బాగా లేట్‌గా వస్తుందన్నారు. ఎప్పుడొస్తుందో వాళ్ళకే తెలియదనడంతో ఆఫీసుకొచ్చేశాను.''

''పర్వాలేదులేరా. ఎలాగూ నీ ఆఫీస్ ఫోన్ నెంబర్, ఇంటి అడ్రస్ వుంది కాబట్టే నో ప్రాబ్లమ్''

''ఆ నమ్మకంతోనే ఆఫీసుకొచ్చేశాన్లే''

''సరే- ఇప్పుడేంటి స్టేషన్‌కి వస్తున్నావా.. లేక..''

''మరో గంటలో ఆఫీస్ అవర్స్ అయిపోతాంయ్. ఇప్పుడు నేను స్టేషన్‌కి రావడంకన్నా, నువ్వే ఆటో పట్టుకుని ఇంటికెళ్ళిపోవడం మంచిది- అడ్రస్ తెలుసుకదా''

''తెలుసు.. వివరంగా రాసుకుని వచ్చాను''

''ఇల్లు కనుక్కోవడం పెద్ద కష్టం కాబోదు.. ఓ గంటలో నేనూ ఇంటికొచ్చేస్తాను''

''అలాగే'' రఘురామ్ ఫోన్ పెట్టేశాడు- బ్రీఫ్‌కేస్ చేత పట్టుకుని స్టేషన్ బయటకు నడిచాడు.


ఆటోస్టాండ్ దగ్గరికెళ్ళాక ఓ ఆటోలోకి వంగి డ్రైవర్‌తో చెప్పాడు ''సంజీవరెడ్డి నగర్''

''కూర్చోండి'' చెప్పి ఆటోని వెనక్కుపోనిచ్చి.. చిన్న జర్క్‌తో కుడివైపుకి లాగి.. మీటరు వేసి, ముందుకు కదిలించాడు.

రఘురామ్ సీట్లో వెనక్కి వాలాడు.

హైదరాబాద్ తనకేమీ కొత్తకాదు. ఆరేళ్ళ క్రితం తను ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తూ నిరంజన్‌తో కలిసి ఒకే రూమ్‌లో ఉండేవాడు. రెండేళ్ళు ఉద్యోగం చేశాక తనకు పెళ్లి కుదిరింది. మామగారి సహకారంతో ఉన్న ఊళ్ళోనే బట్టల కొట్టు పెట్టుకోవడంతో తిరిగి హైదరాబాద్ రానవసరం లేకపోయింది. తనకీ వ్యాపారంతో తీరుబడి లేక చాలాకాలం ఇటువైపు రావటం పడలేదు. ఉత్తరాలు మాత్రం అడపాదడపా రాసుకున్నా ముఖాముఖీ కలుసుకోవడం పెద్దగా జరగలేదు.

తన పెళ్లయ్యాక సంవత్సరం తర్వాత నిరంజన్‌కి సిటీ అమ్మాయితోనే పెళ్లయింది. అప్పుడు పెళ్లికి వచ్చి ఓ రెండు రోజులు ఉండి వెళ్లాడు. మళ్లీ ఇప్పుడే రావడం. అదీ హైదరాబాద్‌లో సూరత్ బట్టలు దొరుకుతున్నాయంటే, చూసి కొనుగోలు చేద్దామని వచ్చాడు. ఎలాగూ వస్తున్నాడు కాబట్టే మిత్రుడినీ



మాసినట్లు ఉంటుందని ముందుగా ఉత్తరం రాసాడు.

''సార్ ఎటెళ్లాలి?''

ఆలోచనల్లో నుండి ఇవతలకు వచ్చాడు రఘురామ్. అటూ ఇటూ చూసి నిరంజన్ చెప్పిన గుర్తులు ఒకసారి గుర్తుకు తెచ్చుకున్నాడు.

''ఇటు పోనివ్వు'' చెప్పాడు అతడు.

ఐదు నిముషాల తర్వాత ఆటో ఓ ఇంటి ముందు ఆపి కిందికి దిగాడు రఘురామ్.

ఇంటిముందున్న నెంబర్ని మరోసారి సరిచూసుకున్నాక ఆటో ఫేర్ చెల్లించాడు అతడు.

సిటీలో మధ్యతరగతి మానవులు జీవించే చాలా ఇళ్లకు తగ్గట్టుగానే, ఆ ఇంటికి ప్రహరీ గోడలేదు. ఇంటి తలుపు వీధిలోనే ఉంది.

పక్కింటి వాళ్లను పలకరించే సంస్కృతి కూడా లేని నగర జీవితం కాబట్టి జనం ఇళ్లలోనే ఉండి టి.వి. చూడడమో లేదా నిద్రపోవడమో చేస్తున్నట్టుంది.

## వినికిడి

కరీనాకపూర్, సల్మాన్ఖాన్, మనీషాకొయిరాలా కలిసి ఓ చిత్రంలో నటిస్తున్నారు. ప్రీతీష్ నంది నిర్మిస్తున్న 'సాహిబ్ బీవీ ఔర్ గులాం' చిత్రంలో ఈ త్రయం కన్పించనుంది. ఇదిలా ఉంటే సల్మాన్తో కలిసి నటించడానికి వెనుకాడుతున్న తరలెక్కువ అవుతున్న ఈరోజుల్లో ఇలా కరీనా, మనీషా కొయిరాలా కలిసి నటించడానికి సిద్ధపడడం చర్చనీయాంశంగా మారింది. అంతేకాదు కరీనా సల్మాన్లు ఇప్పుడెంతో క్లోజ్గా మూవ్ అవుతున్నారని వినికిడి.




సాయంత్రం నాలుగు గంటల సమయం అయినప్పటికీ ఇంకా కొన్ని ఇళ్ల తలుపులు అసలు తెరుచుకోనేలేదు.

అతడు తలుపు దగ్గరగా వెళ్లాక, కాలింగ్ బెల్ నొక్కాడు.

ఓ నిముషం అతడు అలాగే నిలబడి ఉన్నాడుగానీ తలుపు మాత్రం తెరుచుకోలేదు.

రఘురామ్ మరోసారి కాలింగ్ బెల్ నొక్కబోతూ ఆగిపోయాడు. లోపలి నుండి అస్పష్టంగా గుసగుసలు వినిపించాయి.

కాలింగ్ బెల్ చప్పుడు వినిపించకుండా ఉండేంత పెద్ద బిల్డింగ్ కాదు అది. రెండు మూడు గదులుండే ఆ ఇంట్లో కాలింగ్ బెల్ చప్పుడికి నిద్రపోయేవాళ్లు కూడా లేచి కూర్చుంటారు.

అయితే ఒకవేళ నిరంజన్ భార్య నిద్రలో ఉండి ఇప్పుడే మేలుకుందేమో! లేకపోతే బాత్రూమ్లో ఉండి రావడం ఆలస్యమవుతుందేమో? మరి అలా అనుకునేందుకు ఈ గుసగుసలు?

రఘురామ్ ఆ ఆలోచనలలో ఉండగానే తలుపు తెరుస్తున్న చప్పుడయింది. అతడు పెదాల మీదకు నవ్వు తెచ్చుకున్నాడు. తనను ఎప్పుడో పెళ్లిలో చూసింది ఆమె. ఇప్పుడు గుర్తుపడుతుందో లేదో... అన్నట్టు ఆమె పేరూ తనూ మర్చిపోయాడు.

గడియతీసాక, తలుపు సగం మాత్రమే తెరిచి ముఖాన్ని బయట పెట్టింది ఆమె. అప్పుడు గుర్తొచ్చింది అతడికి. ఆమె పేరు మేఘన!

'యస్, కర్రెక్ట్..మేఘననే..' మనసులోనే అనుకున్నాడు అతడు.

ఆమె అతడి చేతిలోని సూట్కేసు చూడలేదు. మూడేళ్ల క్రితం కొద్దిసేపే మాట్లాడి ఉండడంతో పోల్చుకోలేకపోయింది. అందువల్లే ''ఏం కావాలి?'' అని అడిగింది.

''నేను నిరంజన్ స్నేహితుడ్ని. రఘురామ్ని''

అప్పుడు.. అప్పుడు కనిపించింది ఆమె ముఖంలో ఓ రకమైన కంగారు.

'తనను చూసి ఆమె కంగారు పడవలసిన అవసరం లేదు. నవ్వుతూ లోపలికి ఆహ్వానించాలి మరెందుకిలా?' అతడు ఆమె ముఖంలోకి పరిశీలనగా చూసాడు.

అప్పుడే ఏదో అనుమానం మనసులో బీజంలా నాటుకుంది. ఆమె నుదుట పేరుకున్న స్వేదం, ఆ అనుమానం మహావృక్షమయ్యేలా చేసింది. చెదిరి ఉన్న జుట్టు, బొట్టు అది నిజమేనని నిర్ధారణ అయ్యేలా చేసాయి.

నిజానికి అతడికి నిరంజన్ అంటే చాలా ఇష్టం. సిటీ వచ్చాకే పరిచయమయినప్పటికీ ఒకే రూమ్లో ఉండడంతో, చిన్ననాటి మిత్రుల్లా బాగా కలిసిపోయారు. ఒకరి మనసులోని భావాలు మరొకరికి చెప్పుకునేవాళ్లు.

నిరంజన్కి అప్పట్లోనే తనకు రాబోయే భార్య గురించి కొన్ని అభిప్రాయాలుండేవి. ''రఘూ! పెళ్లికి ముందు ఆ అమ్మాయి ఏం చేసింది, ఎలా ఉండేది అన్నది ఆలోచించడం అనవసరంరా. ఎందుకంటే, టీనేజ్లో ఒక్కోసారి తెలిసీ తెలియక ఆడపిల్లలు తప్పు చేస్తుంటారు. పెళ్లయ్యాక భర్త పాత తప్పుల గురించి తెలుసుకోవాలని ప్రయత్నించడం, ఒకవేళ ఆ తప్పుల గురించి ఏదో విధంగా తెలిసిపోయినా బాధపడిపోయి సాధించడం మూర్ఖత్వమేరా. స్త్రీకయినా, పురుషుడికయినా 'కోరిక' సహజమే. కాబట్టి, క్షణికావేశంలోనో లేక కొన్ని బలహీనక్షణాలలోనో ఆడపిల్ల చేసే తప్పులను భర్త క్షమించగలగాలి. నేను మాత్రం పెళ్లికి ముందు ఆ అమ్మాయి ఏమిటి అన్నది పట్టించుకోనుగానీ, పెళ్లయ్యాక నా దగ్గర పవిత్రంగా ఉండాలి. పెళ్లికి ముందు ఆమెది అమాయకత్వం, కాని పెళ్లయ్యాక ఆమె తప్పుచేస్తే అది నా అసమర్ధతగా మారుతుంది కాబట్టి.''

నిరంజన్ మాటలు విని తను ఎంతో ఆలోచించేవాడు. అతడి విశాల హృదయానికి మనసులోనే మెచ్చుకునేవాడు.

తనను అంతగా ఇన్స్పైర్ చేసిన తన మిత్రుడు నిరంజన్ భార్య స్థానంలో ఉండీ ఈమె చేస్తున్న ఈ పని.. ఛీ ఛీ! తలుచుకుంటేనే గుండె మండిపోతోంది.

రఘురామ్ ఇక అక్కడ నిలువలేనట్టు వెనుతిరిగి వెళ్లిపోవాలనుకున్నాడు. కానీ అంతలోనే ఆమె పిలుపు వినిపించింది. ''లోపలికి రండి''

అప్పటికీ అతడి మనసులో ఏదో ఆశ. బహుశా తనది కేవలం అనుమానమేనేమో. లోపలికి వెళ్లాక తన అనుమానం నిరాధారమని తేలిపోతే ఎంత బాగుణ్ణు.

ఆ ఆశనే అతడిని ఇంట్లోకి నడిచేలా చేసింది.

ఇంట్లోకి నడిచాక, ముందు గదిలో కుర్చీ చూపించి నవ్వలేక నవ్వుతూ అడిగింది మేఘన "ఎప్పుడొచ్చారు?"

"ఇప్పుడే రావడం"

"ఉదయం ఆయన మీ కోసమే స్టేషన్ వెళ్లారు. రైలు రాకపోయేసరికి ఇక రారేమో అనుకున్నాం మేము"

"ఆఫీసుకి ఫోన్ చేసాను. ఆ మాటే చెప్పాడు. ఓ గంటలో తను వచ్చేస్తానన్నాడు"

ఆమె ముఖంలో కంగారు మరింతగా హెచ్చింది. క్షణం తటపటాయించాక ఆమె పక్క గది వైపు తిరిగి "నవీన్‌గారూ! అయిపోయిందాండీ" అరిచింది.

రఘురామ్ తల తిప్పాడు.

ఆ గదిలో నుండి ఓ యువకుడు హాల్లోకి వచ్చాడు. అతడికి పాతికేళ్లు ఉంటాయి. ఎంత మామూలుగా ఉందామని ప్రయత్నించినా ముఖంలోని తడబాటు చేసిన తప్పు బయటపడేలా చేస్తోంది. ఆ మనిషి ఎలాంటి స్థితిలో లోపలి నుండి ఇవతలికొచ్చాడో చెప్పడం ఎవ్వరికైనా పెద్దకష్టం కాబోదు.

రఘురామ్‌కి నవనాడులూ కృంగిపోయాయి. ఏదయితే తనకు కేవలం ఓ భ్రమగా మిగిలిపోవాలనుకున్నాడో, అదే వాస్తవంగా మారి బాధపెడుతోంది.

అయితే క్షణంలోనే అతడు తన బాధను మరిచిపోయాడు. తప్పు ఎంతోకాలం దాగదన్నది సత్యం. మరి ఈ చేస్తున్న ఈ తప్పు నిరంజన్‌కి తెలిస్తే? ...ఆ ఆలోచన అతడి బాధను పక్కకు పెట్టి భయపడేలా చేసింది.

అంతలో మేఘన ఆ యువకుడిని పరిచయం చేస్తూ చెప్పింది. "ఈయన నవీన్ గారు. ఎదుర్లిల్లే. కరెంట్ ఫ్యూజ్ పోతే పిలిచాను" ఆ పరిచయంలో సంజాయిషీ ఉంది.

ఆ యువకుడు నమస్కరించాడు. రఘురామ్ ప్రతి నమస్కారం చేసాడు.

వెంటనే ఏదో పని ఉన్నట్టు "వస్తానండి" అంటూ ఆ యువకుడు వడివడిగా వెళ్లిపోయాడు.

"కాఫీ పట్టుకొస్తాను" మేఘన వంటగది వైపు నడిచింది.

హాలులో రఘురామ్ ఒక్కడే మిగిలాడు. మనసంతా ఏదోలా ఉంది. ఆ క్షణం తన మనసులో కదలాడే భావమేమిటో తనకే అర్థం కావడం లేదు.


అది మేఘన పట్ల అసహ్యమా? లేక నిరంజన్ పట్ల జాలో, లేకపోతే అతడికి ఈ నిజం తెలిస్తే ఏమవుతాడోనన్న భయమా?

రఘురామ్ ఆ ఆలోచనల్లో ఉండగానే మేఘన వచ్చి కాఫీ అందించింది.

మరో గంట తర్వాత నిరంజన్ వచ్చాడు. అతడిని ఆప్యాయంగా పలకరించాడు. "రారా! ఆ గదిలోకెళ్లి

## బిజీ

**సినిమాలు, టీవీల్లో ప్రోగ్రామ్స్‌తో చాలా బిజీగా ఉంది ఎక్స్‌ట్రా ఇన్నింగ్స్ తార మందిరాబేదీ. ఇప్పుడామె భర్తతో కలిసి తెగ తిరుగుతోంది. యాడ్స్ షూటింగ్స్‌లో పాల్గొంటోంది. మొన్నామధ్య లాహోర్ వెళ్లినప్పుడు నన్నెంతో బాగా చూసుకున్నారంతా. నన్ను గుర్తుపట్టి ప్రశ్నలు వేశారు. 'నా భర్త నేను చాలా క్లోజ్‌గా ఉంటాం. నన్ను ఆయన భార్యగా చూడాలన్నది నా కోరిక. అంతేగానీ మందిరా భర్తగా ఆయన్ని ఎవరూ చూడకూడదు' అంటోంది ఎంతో ప్రేమగా.**



కూర్చుని మాట్లాడుకుందాం" అంటూ పక్క గదిలోకి తీసుకెళ్లాడు.

ఆ గదిలోకెళ్లగానే రఘురామ్ గోడకేసి పరిశీలనగా చూసాడు... ఆ గోడలకు కరెంట్ మీటర్ లేదు. అది బెడ్ రూమ్.

ఆ గదిలో నుండే నవీన్ వచ్చింది.

★ ★ ★

మేఘనకు పాతికేళ్ల వయసు ఉంటుంది. అద్భుత సౌందర్యరాశి అంటే అతిశయోక్తి అవుతుందిగానీ, అందగత్తె అనడంలో తప్పులేదు.

పాతికేళ్ల వయసంటే కోరికతో ఉరకలెత్తే వయసు కావచ్చు. కాని ఓ భర్తచాటు భార్య కోరికను అదుపు చేసుకోవలసిన అవసరం లేదా? ఆమె చేసే తప్పు వల్ల ఆమెకు ఆనందం దొరకొచ్చు. అదే సమయంలో ఆ భర్త సమాజం దృష్టిలో ఎంత చులకన అవుతాడు? ఆమె తప్పు అతడికి తెలిస్తే మరెంతగా మానసిక క్షోభను అనుభవిస్తాడు.

తప్పు చేసే స్త్రీకి ఈ విషయాలేవీ తెలియదా? తన కోరిక విచక్షణా జ్ఞానాన్ని చంపేస్తుందా?

ఆ రాత్రి రఘురామ్‌కి నిద్రపట్టలేదు. తనేం చేయాలి? తను చూసినది చూడనట్టుగా భావించి తప్పుకుని వెళ్లిపోవడమా లేక మేఘనకే 'ఇది నీ భవిష్యత్తుకి మంచిది కాదమ్మా' అని నచ్చచెప్పి చూడ్డమా. అదీ కాదనుకుంటే నిరంజన్‌కే విషయం చూచాయగా తెలియపరిస్తే? ఆమె మరింతా అదుపు తప్పి ప్రవర్తించకుండా చూసుకుంటాడేమో!

ఊహు! మనసు పరిపరి విధాలా ఆలోచిస్తుంది గానీ, అతడు ఏ నిర్ణయమూ తీసుకోలేకపోతున్నాడు. ప్రతి ఆలోచన వెనుకా ఏదో సమస్య కనిపిస్తోంది.

అతడు మరో విషయమూ గ్రహించాడు. తను ఆమె తప్పును గుర్తించాడన్న విషయం తెలిసిపోయినట్టు మేఘన కూడా తన ముందు కాస్త ఇబ్బంది పడుతోంది.

రాత్రి గడిచింది.

మర్నాడు నిరంజన్ ఆఫీసుకు సెలవుపెట్టాడు. మిత్రుడితో తనూ బట్టలు కొనుగోలు చూసేందుకు వస్తానన్నాడు. ఇద్దరూ టిఫిన్ తిని బయటపడ్డారు.

రఘురామ్ బట్టలు కొనుగోలు చేస్తున్నా అతడి ఆలోచనంతా మేఘన చుట్టూనే తిరుగుతోంది. తామిద్దరూ ఇంట్లోంచి బయటపడడంతోనే, ఆమె మళ్లీ ఎదురింటి నవీన్‌తో...?

ఆ సమయంలో అతడికి తన పక్కనే ఉన్న నిరంజన్ మీద విపరీతమైన జాలి కలిగింది.

మధ్యాహ్నం హోటల్లో భోంచేసారు. సాయంత్రానికి కొనుగోలు పూర్తయింది. సరుకును ట్రాన్స్‌పోర్టులో వేసేశారు.

పని ముగిశాక బస్సెక్కి ఇంటికి దగ్గరలో బస్టాప్‌లో దిగినప్పుడు నిరంజన్ బస్టాప్‌లో నిలబడి ఉన్న ఓ అమ్మాయికేసి తదేకంగా చూసాడు.

నిరంజన్ అలా చూడడం గమనించిన రఘు

రామ్ మెల్లగా అడిగాడు. ''ఏమిట్రా? ఆ అమ్మాయి కేసి అలా చూస్తున్నావ్?''

''ఆ అమ్మాయిని చూసావా?''

''ఆ!... చూసాను.''

''తను గురించి చెపుతాను పదా..'' నిరంజన్ మిత్రుడి చెయ్యి పట్టుకుని ముందుకు నడిపించసాగాడు. కొద్దిదూరం వెళ్లాక చెప్పాడు. ''ఆ అమ్మాయి మా ఇంటి ఎదురుగా ఉండే నవీన్ అనే వ్యక్తి భార్య. అతగాడికేమో నైట్ డ్యూటీ ఉంటుంది. ఎక్కువగా అతను నైట్ డ్యూటీకి వెళ్లిన రోజు మా పక్కింట్లో ఉండే కిషోర్ ఆ ఇంట్లో దూరుతుంటాడు''

రఘురామ్ షాక్ తిన్నట్టు, అప్రయత్నంగానే తల తిప్పి మిత్రుడి ముఖంలోకి చూసాడు.

అది గమనించిన నిరంజన్, సన్నగా నవ్వాడు. ''ఏంటీ? అంత ఒద్దికగా కనిపించే ఆ అమ్మాయి అలా బరితెగించి ఎలా ప్రవర్తించగలదు అని ఆలోచిస్తున్నావా? నీకో నిజం చెప్పనా, ఆడయినా-మగయినా కొన్ని విషయాలలో రూపానికీ, ప్రవర్తనకూ అసలు పొంతన కుదరదు. అందులోనూ ముఖ్యంగా కోరిక విషయంలో''

రఘురామ్ కొద్దిక్షణాలు మాట్లాడలేకపోయాడు. అసలు ఏం మాట్లాడాలో కూడా అతడికి అర్థం కావడం లేదు. అతడు పక్కన నడుస్తున్న జనంకేసి కూడా చూడడం లేదు.

చాలాసేపటికి తేరుకుని తన మనసులో జనించిన మొదటి అనుమానాన్ని బయటపెట్టాడు. ''మరి ఈ విషయం ఆమె భర్తకు తెలుసా?''

నిరంజన్ నవ్వాడు ''తెలియదు. భార్య తప్పు ఊరంతా తెలిసాకే, చిట్టచివరగా భర్తకు తెలుస్తుంది''

''అతడు నీకు బాగా పరిచయమా?''

''క్లోజ్‌గానే మాట్లాడుతుంటా?''

''మరి అలాంటప్పుడు ఆ వ్యక్తికి చూచాయగానయినా, అతడి భార్య గురించి చెప్పడం మంచిదేమో కదా?''

అప్పటికి ఇల్లు మరో పాతిక గజాల దూరంలోనే ఉంది. ఇంటికి చేరుకునేసరికి, మిత్రుడి ప్రశ్నకు జవాబు చెప్పడం సాధ్యం కాదనిపించిందేమో, నిరంజన్ ఆగాడు. అతడు ఆగడంతో రఘురామ్ కూడా ఆగిపోయాడు.

''అది సరయిన ఆలోచన కాదురా. ఎందుకంటే, భార్యాభర్తల మధ్య ఉండాల్సింది నమ్మకం. ఒకరినొకరు అర్థం చేసుకునే గుణం. అలాగే ప్రేమ, అభిమానం, ఆప్యాయతలు వారి మధ్య అందమైన పొదరిల్లులా అల్లుకుని ఉండాలి. కాని నేటి సమాజంటలో దురదృష్టమేమిటంటే, ఎంతో కొంత శాతం భార్యాభర్తల్లో ఎవరో ఒకరు నిజాయితీని కనపరచకపోవడం. వారికి కోరిక ప్రధానం కాగా, విలువలను వదిలేస్తున్నారు. పిల్లి కళ్లు మూసుకుని పాలు తాగితే, దాని తప్పు జనం తెలుసుకోలేకపోతారా? తప్పు చేసే వ్యక్తిని సమాజం గుర్తించి వాళ్లని సమాజం చిన్నచూపు చూస్తుంది. తప్పు చేస్తున్న ఆ వ్యక్తి గురించీ, సమాజం గురించి పక్కన పెట్టి- కొద్దిసేపు తప్పు చేస్తున్న వ్యక్తి జీవిత భాగస్వామి గురించి ఆలోచిస్తే? కొందరికి తన జీవిత భాగస్వామి మీద విపరీతమైన ప్రేమ ఉంటుంది. ఒక్కోసారి అతడు లేదా ఆమె తప్పు చేస్తున్న విషయం ఆ జీవిత భాగస్వామికి తెలిసి ఉండొచ్చు. అంత ఆ వ్యక్తి ఓ రకమైన భ్రమలో ఉంటాడు. తన లైఫ్ పార్టనర్ తప్పు చేస్తున్న విషయం తనకు మాత్రమే తెలుసు అనుకుంటాడు. ఒకవేళ సమాజానికి తెలిసినా, ఆ విషయం భర్తకు తెలియదు కాబట్టి సరిపోయింది. తెలిస్తే అతడు...' అని సమాజం ఆ భర్త సమర్థత మీద నమ్మకం కనపరుస్తుందని తనను తాను నమ్మించుకుంటూ తన సమర్థతను సమాజం గౌరవిస్తుందని భ్రమ పడుతుంటాడు. ఇప్పుడు నేను వెళ్లి ఆ నవీన్‌కి పరిస్థితి వివరిస్తే అతడి భ్రమ పటాపంచలవుతుంది. శిక్షించడమో లేక తనకు తానే స్వయం శిక్ష విధించుకోవడమో చేస్తాడు. ఇలా జరగడం కన్నా అతడి భ్రమలో అతడిని ఉంచడం మంచిది కదా?'' చెప్పడం ఆపాక దీర్ఘంగా నిశ్వసించాడు నిరంజన్.

అప్పుడే రఘురామ్ దీర్ఘంగా నిట్టూర్చాడు. అతడి మనసు తేలికయింది. నిన్నటి నుండి కొట్టుమిట్టాడుతున్న ఓ సమస్యకు జవాబు దొరికింది. అతడు తనకు మిత్రుడే కావచ్చు. కానీ ఓ భర్త భ్రమను దూరం చేసి బాధా ప్రపంచంలోకి నెట్టే హక్కు తనకెక్కడిది?

''పదరా'' అన్నాడు నిరంజన్.

ఇద్దరూ ముందుకు నడిచారు.

అయితే అతడు ఆ రాత్రి మేఘన ఒంటరిగా చిక్కినప్పుడు చెప్పాడు..''చూడమ్మా! కోరిక విచక్షణా జ్ఞానాన్ని చంపేస్తుంది. క్షణికమైన సుఖం అందించేవాడు జీవితాంతం తోడుగా ఉండ లేడు. జీవితాంతం తోడుగా ఉండే వ్యక్తికి వయసులో ఉన్నప్పుడు మానసికంగా చిత్రవధ చేయడం భవిష్యత్‌కి మంచిది కాదు..ఎందుకు చెపుతున్నానన్నది అర్థం చేసుకో''

ఆమె అర్థం చేసుకుని మారుతుందో, లేదో తనకు తెలియదు. కానీ చెప్పడం తన బాధ్యత. అందువల్ల ఆమెకు కోపం వచ్చినా తను లెక్క చేయడు. తన మాటలకు మారితే మాత్రం సంతోషిస్తాడు.

☆

## కల

**సృష్టిలో ఉన్న జీవుల్లో చక్కగా కలలు కనడం మనకే సాధ్యం. మనం కనే కలలు మన వ్యక్తిత్వాన్ని ప్రభావితం చేస్తాయి. అమీషా పటేల్ కూడా తనకి ఎన్నో కలలున్నాయంటోంది. 'చిన్నప్పటినుంచీ నేను నటిని కావాలనుకున్నాను. సినిమాల్లో నటించడం ప్రారంభించాక చాందినీ చిత్రంలో శ్రీదేవిలా, దిల్‌వాలే..చిత్రంలో కాజోల్‌లా, మృత్యుదంత్ చిత్రంలో మాధురీలాంటి క్యారెక్టర్స్ చేయాలని కలలు కన్నాను. నేను అనుకున్నవి ఇంకా నెరవేరలేదు. వాటి కోసం వేయికళ్లతో ఎదురు చూస్తున్నాను' అంటోంది అమీషా.**

